CS (Main) Exam,2021

**HXS-U-TLG**

# తెలుగు / TELUGU

## పేపరు I / Paper I

## (సాహిత్యం) / ( LITERATURE )

నిర్ణీత సమయం : **మూడు** గంటలు
*Time Allowed : **Three** Hours*

గరిష్ఠ మార్కులు : **250**
*Maximum Marks : **250***

---

### ప్రశ్నపత్రం నిర్దిష్ట సూచనలు

**ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :**

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

**ఒకటి, ఐదు** ప్రశ్నలు తప్పనిసరి. మిగిలిన వాటిలో ఏ **మూడింటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి. కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ, పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

*Word limit in questions, wherever specified, should be adhered to.*

*Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

---

## SECTION A

**Q1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానం రాయండి. సమాధానం 150 పదాలకు మించరాదు :** *10×5=50*

(a) ద్రావిడ భాషల ప్రత్యేక లక్షణాలను పేర్కొనండి. *10*

(b) పత్రికా రచనలో తెలుగు భాషా ప్రయోగాలను వివరించండి. *10*

(c) వృత్తి పదాల ఆధారంగా తెలుగు ప్రాంతాన్ని భాషా మండలాలుగా విభజించిన రీతిని విశదీకరించండి. *10*

(d) ద్రావిడ భాషలలో కనిపించే మనుష్యవాచక సంఖ్యా పదాలను తెలపండి. *10*

(e) శాస్త్రీయ, సృజనాత్మక రచనల అనువాదంలో ఎదురయ్యే సమస్యలను పరిశీలించండి. *10*

**Q2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) క్రీ.శ. 1100 నుండి క్రీ.శ. 1399 కాలం నాటి ప్రాచీనాంధ్ర శాసనాలలోని తెలుగు భాషా పరిణామాన్ని గమనించండి. *20*

(b) తెలుగు భాష ఆధునికీకరణలో భాషా, సాహిత్యోద్యమాల పాత్రను నిరూపించండి. *20*

(c) అనువాద పద్ధతులను వివరించి, వాటి ప్రయోజనాలను సంక్షిప్తంగా తెలియజేయండి. *10*

**Q3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) తెలుగు వాక్యం నిర్మాణ క్రమాన్ని వివరించండి. *20*

(b) జయంతి రామయ్య పంతులు, గిడుగు వేంకట రామమూర్తి నడిపిన తెలుగు భాషోద్యమాలను గూర్చి చర్చించండి. *20*

(c) తెలుగు భాషలో ప్రవేశించిన అన్యదేశ్య పదాలను గుర్తించండి. *10*

**Q4. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) మాండలిక భాష ప్రామాణికతను గుర్తించండి. *20*

(b) పదం, పదాంశం, సపదాంశాలను ఉదాహరణ పూర్వకంగా వివరించండి. *20*

(c) తెలుగులో కర్తరి, కర్మణి వాక్య ప్రయోగాలను సోదాహరణంగా విశదీకరించండి. *10*

## SECTION B

**Q5.** **క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. సమాధానం 150 పదాలకు మించరాదు :** *10×5=50*

(a) ప్రాఙ్నన్నయ యుగంలోని దేశి సాహిత్యాన్ని వివరించండి. *10*

(b) పాల్కురికి సోమనాథుని బసవపురాణం ప్రాశస్త్యాన్ని తెలియజేయండి. *10*

(c) తాళ్ళపాక అన్నమయ్య ఆధ్యాత్మిక సంకీర్తనలను పరిశీలించండి. *10*

(d) వృత్తిజీవన చిత్రణగల కథలను పరిచయం చేయండి. *10*

(e) స్త్రీవాద రచనలలో శ్రమ దోపిడి నుండి స్త్రీ విముక్తి సాధనను వివేచించండి. *10*

**Q6.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) నన్నయ ఆంధ్ర మహాభారత రచనకు గల చారిత్రక, సాహిత్య నేపథ్యాలను వివరించండి. *20*

(b) నవ్యకవిత్వ లక్షణాలను పరిచయం చేయండి. *20*

(c) శ్రీనాథుడు స్కాందపురాణం ఆధారంగా రాసిన రచనలను వివరించండి. *10*

**Q7.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) ఆంధ్ర మహాభారతంలో తిక్కన తీర్చిదిద్దిన రాయబారాలలోని రాజనీతిని వివరించండి. *20*

(b) తెలుగు ప్రబంధాలలోని ప్రకృతి వర్ణనలను విశదీకరించండి. *20*

(c) ప్రపంచీకరణ నేపథ్యంలో అంతరించి పోతున్న జానపద కళారూపాలను పేర్కొని, వాటి అస్తిత్వానికి దోహదపడే మార్గాలను సూచించండి. *10*

**Q8.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) ఎర్రన, నాచన సోమనాథుల కవిత్వ తత్త్వాన్ని, తెలుగు సాహిత్యంలో వారికున్న స్థానాన్ని వివేచించండి. *20*

(b) దక్షిణాంధ్రయుగంలో కవయిత్రులు రచనా వైశిష్ట్యాన్ని విశ్లేషించండి. *20*

(c) ఆధునిక సాహిత్యంలో అభ్యుదయ కవులు తెచ్చిన మార్పులను పరిగణించండి. *10*